# గండభేరుండము ★

రచన :
'రా పా క'

గండభేరుండానికి నాలుగు కాళ్ళనీ, శరభ మృగానికి ఎనిమిది కాళ్ళనీ అంటూంటారు. నిజానికి అవిఎక్కడా వున్నట్టు కానరాలేదు. బహుశా మా గురువుగారన్నట్టు 'మనుష్య రూపేణ మృగాశ్చరంతి' అను జాతీయము నను సరించి అవి వున్నట్టు మాతో కొండజాతి వాడు చెప్పాడు.

మా విద్యార్థులందరం విహారయాత్రకు బెండికొండకు వెళ్ళేం. ధనుర్బాణాలు ధరించిన ఒక బోయ నిల్చున్నాడు. ఏం బోయన్నా! నువ్వేదన్నా వేటాడి వచ్చావా? అని అడిగాం. తానొక పక్షిని వేటాడేనని అదో పెద్దకథని మాకు చెప్పదొడగేడు. దాని పూర్వజన్మ వృత్తాంతం చెప్తాను వినమన్నాడు. నీకెలా తెల్సునన్నాం. అడవివారి కాజ్ఞానం, మంత్ర శక్తులు వుంటాయన్నాడు. సరే! నీకథ చెప్ప మన్నాం.

'బోయల్లారా! (బోయ్స్) నేను వేటాడిన పక్షి క్రిందటి జన్మలో ఒక బ్రాహ్మణుడు తన గతజన్మ విశేషం వల్ల ఓస్కూలుకి హెడ్మాష్టరయ్యాడు. తన క్రింది ఉపాధ్యాయుల్ని వేధించుకు తింటూండేవాడు. హెడ్మాష్టర్నే అధికార మదంతో తనకు అడ్డులేదనే అహంభావంతో ఏలుబడి చేస్తున్న రండీ బండ మొండివాడు. అందువల్ల యీ జన్మలో 'గంఢ భేరుండ' మై పుట్టేడు.

అదిగో అప్పుడే తొమ్మిదిన్నర కావొస్తోంది. బళ్ళో గంట గణగణ కొట్టేస్తున్నాడు ప్యూన్. ఓయ్, బోయన్నా! నువ్వు చదువుకున్న వాడిలా బడిసంగతంతా చెప్తేస్తున్నావే!' అందులో యింగ్లీషులో కూడా 'ప్యూన్' అనీ అంటూన్నావే!

'తమ్ముల్లారా! నేను కూడా క్రిందటి జన్మలో ఆబళ్ళో చదివిన విద్యార్థినే! మాది వాల్మీకి కులం. మా మూల పురుషుడు అడివివాడై చక్కని సంస్కృతం పలక లేదా? మా కులస్థుడు ఏకలవ్యుడు ధనుర్వేదం అభ్యసించ లేదా! మాకు విద్యలన్నీ కరతలామలకములు. నేనా కులానికి చెందిన వాణ్ణని నన్నా హెడ్మాష్టరు అసహ్యించుకుంటూ రోజూ పిల్లల దగ్గర నన్ను 'మాలముండా కొడకా!' అనీ తిడుతూ వుండే వారు. అది నాకు అవమానకరంగా వుండేది. అయినా అతనుమాత్రం నాకు గురువే, నేనెందుకీకులంలో పుట్టేనా? అనీ నాలోనేనే బాధ పడ్తుండేవాణ్ణి, కుమిలి పోతూవుండే వాణ్ణి. ఎలాగేనా అతని దయను సంపాదించాలి, అతని లోని భావాన్ని దూరం చేయాలి. ఇంతకూ నా గాలేనా సోకితే కదా! ఎలా దగ్గరకు చేరడం. అందుకు ప్రతీకారంగా, 'పతిత పావనుడు' నన్ను బోయగా అతణ్ణి భేరుండ పక్షిగా జన్మింప చేశాడు. అందుచేతనే నాపేరు 'బోయ్'గా మారింది. స్వార్థుడైన మా హెడ్మాష్టరు రోజూ లేటుగా వస్తుండేవాడు. తానెక్కడికి పోయినా టికానా' లేదు. అడిగే వాళ్ళు లేరనే అహంకారం. ఓ. డి. రాసుకొని రోజులు తరపున ఎగ్గొట్టేస్తుండేవాడు. తానే జీతాలు మార్చుకొని వస్తుండేవాడు. దీర్ఘకోపి. ప్రతీ టీచరూ నెలనెలా టీపార్టీ చేయాలనీ కట్టడిచేశాడు. అలా చెయ్యని ఉపాధ్యాయుని పైకసి తీర్చుకోడం, శలవు శాంక్షన్ చెయ్యక పోవడం

లాండి కక్షలు తీర్చుకొంటూండే వారని మా మేష్టర్లు వాళ్ళలో వాళ్ళు గుసగుసలాడు కొంటూండేవారు. నేనా మాటలు తడక వార నుండి వింటూండే వాణ్ణి. హెడ్మాష్టరు మెప్పుకో సాన్నని నేను వీళ్ళ మాటలు మోసుకు వెళ్తుండే వాణ్ణి ఆ పాపఫలితమే నాకీ పుట్టుక. అతగాడి కారణం వల్ల నాకు చావు మూడింది. నా కార ణంవల్ల అతని కిప్పుడు చావు కలిగింది_కొంత కాలం నేను గూఢచారి పని చేశాను. ఎలా మిగతా మేష్టర్ల వార్తలు చేరుతున్నాయో? పాపం వాళ్ళు తెల్సుకో లేక పోయేవారు-వాళ్ళలో ఎవరో మోస్తున్నారని వాళ్ళలో వాళ్ళకు మనస్పర్థలు ఏర్పడ్డాయి. ఆ కారణంగా రెండు గ్రూపులుగా విడిపోయారు. ఈ విధంగా ఏడాది గడిచింది. రెండో ఏడాది ప్రవేశించింది మొదట్లో మేష్టర్లంతా నమస్కారాలు చేయాలి అనే శాసనాన్ని ప్రవేశ పెట్టేరా హెడ్మాష్టరు. దానికి కొందరు స్వపక్షులు తందానా పలికేరు. ఆయన స్కూల్లోనే కాపురం పెట్టేడు.

మాకు పరీక్షల కొక తెల్లకాగితమైనా యిచ్చిన పాపాన్ని పోలేదు. ఎవరితో చెప్పినా నామాట వినేవారు కారు. అలా అంటున్నా నని నామీద అందరికీ కోపమే. అందరూ నన్ను నానా అవమానాలు చేసుకొంటూండేవారు. ఆనోటా, ఆనోటా మా యింటికి సంగతి తెల్సింది. నన్ను మానాన్న వీపుచితక తన్నేడు, మా అమ్మ తిట్టింది, మా చెల్లెళ్ళు, తమ్ముళ్ళు నన్ను హేళన చేసేవారు. పరిస్థితు లెలావున్నా మెల్లగా నేను పదియవ తరగతిలో ఫస్టులో ప్యాసయ్యాను. నేను పెంకి వాణ్ణని అయినా పరీక్ష ప్యాసయ్యా నని అందరూ అన్నారు. 'సర్టిఫికెట్' పుచ్చు కుందామని స్కూలుకి వెళ్ళేను.

ఆరోజు హోరుమని వర్షం. పాకలు కారి పోతున్నాయి. నాబట్టలు తడిసిపోతున్నాయి. ఆస్థితిలో నేను హెడ్ మాస్టరు గారి దగ్గరకు వెళ్లేను. సర్టిఫికెట్ యిమ్మని, అప్లికేషన్ యిచ్చేను 'ఐతే! నువ్వెప్పుడూ మేష్టర్లని హేళన చేస్తుంటావు. అక్కడ మాటలిక్కడ యిక్కడ మాట లక్కడా మోస్తుంటావు. అని నాకు కుర్రవాళ్ళు చెప్పేరు. దాంతో మాలో మాకు మనస్పర్థలు కలిగేయి! కాబట్టి నువ్వు ప్రతీక్లాసుకీ వెళ్ళి నేను యిలాంటి తప్పు చేసేవాణ్ణి మీరెప్పుడూ యిట్టి తప్పుచేయ కండి అనీ ప్రతీ కుర్రాడి దగ్గర క్షమాపణ చెప్పు కోవాలి. క్లాసుల్లోనీ తప్పొప్పుకుంటే సర్టిఫికెట్ యిస్తామన్నారు. సరే! అన్నాను. అన్ని క్లాసుల్లోకి వెళ్ళేను. అందరి దగ్గర నా పొర పాటు వొప్పుకున్నాను.

లాంగ్ బెల్లయింది. అందరూ ఎవరిళ్ళకు వాళ్ళు వెళ్ళిపోయారు. నాలో ఏదో చెప్పరాని బాధకలిగింది. బైట హోరు మని గాలీ వర్షం. ఆ రాత్రంతా ఆపాకల్లోనే వుండిపోయాను. పెద్ద మెరుపు మెరిసింది. పిడుగుపడింది. అంతే నాకు తెల్సు. మరి కొద్దిరోజులు నాదేహమెక్క డుందో? నాకు తెలీదు. ఏడాదిలోపు నేను కొండ మీద వున్నాను. కాబట్టి అబ్బాయిలూ మీరు కూడా నాలాగే కిరాతులు కాకూడదు. నేను గండభేరుండాన్ని వేటాడినా గురుతుల్యు మని దానికి దహన సంస్కారాలు చేస్తాను. అన్నాడు బోయ.

'బోయన్నా! ఇంత సంస్కారం నీకెలా వచ్చిందంటావ్?' 'నాన్నల్లారా! అదే పూర్వ జన్మ సంస్కారం. నేను ఒక జన్మలో మాలనై, మరోజన్మలో కోడునై, ఇంకోజన్మలో ఛాప

# -: ముద్దు :-

రచన :

శ్రీ తమ్మిశెట్టి రామారావు.

(గత సంచిక తరువాయి)

"ఏమిటండి! మీరు మరీను చల్లకివచ్చి, ముంతదాస్తున్నట్లు మాట్లాడుతున్నారు" అంది శ్యామల.

క్రిష్ణకి కొంచెం ధైర్యం వచ్చింది ఆమెకళ్ళలోకి సూటిగా చూస్తూ అన్నాడు.

"ఒక ముద్దు"

"యూసిల్లీ! ఏమిటండి ఆమాటలు" అంది శ్యామల.

"అందుకేనండీ! నేను మొదటే చెప్పాను" కొంతసేపు సిగ్గుపడి నిలబడి పోయింది శ్యామల. తర్వాత ఆలోచించుకుని అంది___

"సరే కథరాయండి! చూద్దాం!"

"అయితే ఎల్లుండి సరిగ్గా యీటైంకి వచ్చెయ్యండి. మీగురించి ఏదురు చూస్తుంటాను." అన్నాడు క్రిష్ణ.

♦ ♦ ♦

జరిగింతంతా విని "ఇది జరిగేపని కాదు" అన్నాడు శేషగిరి.

"ఎందుకు కాదు? కథ రాసిస్తే చూద్దాం! అందిగా" అన్నాడు క్రిష్ణ.

"బెట్ కలుపుతున్నాను నిజంగా శ్యామలే నీకు ముద్దు ఇచ్చిన రోజులకి నేను నీకు పాతిక రూపాయలిస్తాను లేక పోతే నాకు నీవు ఐదురూపాయ లీయగలవా?" అన్నాడు.

"అలాగే రేపు ఉదయం తొమ్మిది గంటలగి సాయాంకి వచ్చిచూడు. మరొక మనిషి ఇక్కడ మనులు తున్నట్టు శ్యామలకి అను మానం రాకూడదు నీవు ఎక్కడైనా నాక్కొని కిటికీలోంచి చూడు నేను చెప్పినట్టు జరక్కపోతే నీకు ఐదుకాదు, పదిరూపాయలిస్తాను" అన్నాడు క్రిష్ణ.

"ఓ_కే అంటే ఓ_కే" అనుకున్నారిద్దరూ.

♦ ♦ ♦

క్రిష్ణగదిలో పచార్లు చేస్తున్నాడు. శ్యామల ఇంకా రాలేదు. టైం వంక చూసుకున్నాడు. తొమ్మిదింపావు కావస్తోంది క్షణ క్షణానికి క్రిష్ణ మనసు వూహాతరంగాల్లోకి తేలిపోతోంది.

తను ఇప్పుడొక ఘనకార్యం చేయబోతున్నాడు. రెడ్ రోజా! కాలేజీ జ్యోతి! ఏ విషయంలోనూ ఎవరినీ లెక్క చేయని అందాల రాణి! తనగదికి స్వయంగా వచ్చి తియ్యని ముద్దు ఇవ్వబోతోంది. తనజన్మ పావనం అవబోతోంది.

తన కార్యక్రమానికి ఏ ఆటంకమూ రాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నాడు క్రిష్ణ. ఇక పోతే శ్యామల తన దగ్గరికి వచ్చినపుడు ఏవిధంగా ముద్దు పెట్టుకోవాలో ఆలోచిస్తున్నాడు,

రాజేష్‌ఖన్నా హేమమాలిన్ని ముద్దుపెట్టుకున్నట్టా? లేక రాజబాబు రమాప్రభను ముద్దుపెట్టు కున్నట్టా? లేక ఎవర్‌గ్రీన్ హీరో అక్కినేని నాగేశ్వరరావు వయ్యారితార వాణిశ్రీని ముద్దు పెట్టు కున్నట్టా?

ఏ స్టైపుకిస్ అయితే బావుంటుందో ఆలోచిస్తూనే వున్నాడు.

అంతలో వయ్యారం వలకబోసుకుంటూ వచ్చింది శ్యామల అష్ణగుండెల్లో దడ మొదలైంది. శ్యామల తిన్నగా క్రిష్ణ దగ్గరికి వచ్చింది.

"కథ రాసారాండీ?" అంది చిరునవ్వుచిందిస్తూ.

"భలేవారండీ! మీరు రాయమనడం, నేను రాయక పోవడంనా? ఇదిగోనండీ కథ మంచి థీమ్ దొరికింది చప్పునకథ రాశేసాను" అంటూ కథ ఆమెకివ్వబోతూ వెనక్కి తీసుకున్నాడు.

"కథ చూడనివ్వండి" అంది శ్యామల.

"అదేం కుదరదు ముద్దిస్తేనే" అన్నాడు క్రిష్ణ కొంటెంగా.

డనై, వేరే జన్మలో ఏజీవునిగా జన్మిస్తానో? అదాజీవుని మంచి వల్ల-తానుచేసే సత్కర్మ వల్ల కలుగుతుంది అన్నాడు.

'అయితే క్రిమి-కీటకాలు ఏమి కర్మచేస్తాయంటావ్?'

'అవికూడా ఒకరికి ఉపయోగపడతాయ్'

నీ వల్ల మంచి నీతికథ విన్నాం-మాలో అజ్ఞానం నశించింది.

అసలైన విజ్ఞానం, తెల్సుకున్నాం. మరిమేం వెళ్ళొస్తాం, శలవ్ అన్నాం.